**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రాజాఇలాంగో**

**క్రిమినల్ అప్పీలు నెంబరు.1136/2015**

**ఉత్తర్వు:**

మొదటి తరగతి జ్యూడీషయల్ మేజిస్ట్రేట్, లుక్సెట్టిపేట్, జారీ చేసిన 16.06.2018న, సి.సి.నెంబరు.188/2011లోని ఉత్తర్వును సవాలు చేస్తూ, అప్పీలు దారుడు ఈ అప్పీలును దాఖలు చేసెను.

తొలుత, ఎ.భూషణరావు అనువారు, రెండవ ప్రతివాదికి విరుద్ధముగా, రెండవ ప్రతివాది తన నుండి, చేబదులుగా రూ.1,00,000/- తీసుకున్నాడని, దానిని తిరిగి, చెల్లించమని కోరగా, తేది. 17-03-2011, నెంబరు.423849 గల చెక్కును రెండవ ప్రతివాది ఇచ్చినట్లుగా ఆరోపించుచూ లక్సెట్టిపేట్, మొదటి తరగతి జ్యూడిషయల్ మేజిస్ట్రేట్ కోర్టులో సి.సి.నెంబరు.188/2011ను దాఖలు చేసెను.పేర్కొన్న చెక్కును బ్యాంకులో వేయగా, తగినంత నిధులు లేవను కారణముపై చెక్కు తిరస్కరించబడినదని, ఇంకనూ ఆరోపించబడినది. అందువలన, 2వ ప్రతివాదికి వ్యతిరేకంగా ప్రైవేట్ ఫిర్యాదు చేయబడినది. కేసు అపరిష్కృతంగా ఉండగా, భూపతి రావు మరణించెను. ఆయన వారసులు అనగా అప్పీలుదారులు రికార్డులోనికి తీసుకువచ్చారు.తేదీ.16-06-2015న అప్పీలు దారులు క్రింది కోర్టులో హాజరు కావడంలో విఫలమైనందున, తేది.16-06-2015 నాటి సవాలు చేయబడిన ఉత్తర్వు ద్వారా క్రింది కోర్టు సి.సి.ని కొట్టివేసినది.దాని వలన వ్యధితుడై, ప్రస్తుత క్రిమినల్

అప్పీలు వేయబడినది.

-

16-06-2015కి బదులుగా, 17-06-2015 గా కోర్టులో విచారణ తేదిగా పొరటుగా పేర్కొనబడుట వలన,వారు ఆ తేదీన కోర్టులో హాజరు కాలేకపోయినారని,మరియు వారి గైర్హాజరీ, ఉద్దేశ పూర్వకము గాని లేక కావాలని గానీ కాదని, ప్రాజ్ఞులు అప్పీలుదారుల న్యాయవాది వాదించెను. అప్పీలుదారులకు బలమైన కేసు కలదని, అప్పీలుదారుల గైర్హాజరీ,ఉద్దేశపూర్వకంగా గాని, లేక కావాలని గాని కాదను విషయం పరిగణించకుండా, క్రింది కోర్టు ఫిర్యాదును కొట్టి వేసినదని, అటువంటిది రెండవ ప్రతివాది నిందితుని నిరపరాధిగా చేయునని, ఆయన కొనసాగింపుగా వాదించెను.

-

3. కేసును వినిన తర్వాత రికార్డులోని సాక్ష్యాలను పరిశీలించబడినది.

-

కేసులోని వాస్తవాలు మరియు పరిస్థితుల దృష్ట్యా, విచారణ కొరకు వచ్చు తేదీన, కేసు వేయగా, క్రింది కోర్టులో ఆ తేదిన తొలిసారి అప్పీలుదారులు గైర్హాజరైనారను కారణంగా మాత్రమే ఫిర్యాదు కొట్టివేయబడినదని, న్యాయము యొక్క ప్రయోజనము దృష్ట్యా, ఫిర్యాదును ఫైల్ లోకి పునరుద్ధరించుట ద్వారా, అప్పీలుదారులను వారి కేసును కొనసాగించు కొనుటకు ఇంకొక అవకాశం ఇవ్వవచ్చని, ఈ కోర్టు అభిప్రాయ పడుచున్నది.

ఆ ప్రకారంగా, సి.సి.నెంబరు.188/2011 నందలి తేది.16-06-2015 నాటి మొదటి తరగతి జుడిషయల్ మేజిస్ట్రేట్,లుక్సెట్టిపేట్ జారీ చేసిన ఉత్తర్వు రద్దు చేయుచూ కేసును పునరుద్ధరించబడినది, క్రిమినల్ అప్పీలు అనుకూలంగా పరిష్కరించబడినది. క్రింది కోర్టును

రెండవ ప్రతివాదికి తాజాగా సమన్లు జారీ చేయుటకు, చట్టం ప్రకారం కేసును కొనసాగించవలెనని, ఆదేశించబడినది.ఏమైనా, ఇతర పిటిషన్లు పెండింగులో ఉన్నట్లైతే అవి ముగించబడినవి.

**న్యాయమూర్తి రాజా ఇలాంగో**

**తేది.నవంబర్ 03,2015.**
**కే టి ఎల్**